పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

- 28న విజయవాడలో రాష్ట్రస్థాయి కార్యక్రమం : గిరి కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ఈనెల 28న విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య కేంద్రంలో జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎపి జెఎసి అమరావతి జిల్లా చైర్మన్ గిరి కుమార్ రెడ్డి, సెక్రటరీ జనరల్ కృష్ణ కోరారు. మంగళవారం కర్నూలు కలెక్టరేట్‌లోని పొదుపు భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఇప్పటివరకు పిఆర్‌సి ప్రకటన చేయలేదని విమర్శించారు. ఆర్థిక సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. మంత్రుల కమిటీ పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ ఎపి జెఎసి అమరావతి ఉద్యమ కార్యాచరణలోకి వెళ్లిందన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుండి పెద్ద ఎత్తున ఉద్యోగులు పెన్షనర్లు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఎపి జెఎసి అమరావతి జిల్లా నేతలు నాగ రమణయ్య, మద్దిలేటి, సహేరా భాను, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పైలట్లకు 100 శాతం ర్యాండమ్ డోపింగ్ పరీక్షలు

న్యూఢిల్లీ : విమానయాన భద్రతను మరింత పటిష్టం చేసేందుకు పైలట్లు, క్యాబిన్ క్రూ సభ్యులందరికీ వంద శాతం ర్యాండమ్ డోపింగ్ పరీక్షలు నిర్వహించే దిశగా కేంద్ర విమానయాన మంత్రిత్వ శాఖ రోడ్‌మ్యాప్ సిద్ధం చేస్తోంది. డిజిసిఎ ప్రతిపాదించిన మార్గదర్శకాల ప్రకారం ముందస్తు సమాచారం లేకుండా రక్తం, ఉమ్మి, మూత్ర నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించను న్నారు. డ్రగ్స్ లేదా ఆల్కహాల్ తీసుకున్నట్లు తేలితే లైసెన్స్ రద్దు వంటి కఠిన చర్యలు తీసుకోనున్నారు. విమాన ప్రయాణికుల భద్రతకు ఈ చర్యలు కీలకమని అధికారులు తెలిపారు.

'స్పెషల్ టెట్'పై ఇన్ సర్వీస్ టీచర్ల సమరం

- యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన
- కలెక్టరేట్లు, డిఇఒ కార్యాలయాల ఎదుట నిరసన
- రద్దు చేయకుంటే 3న చలో విజయవాడ

పార్వతీపురంలో మెడకు ఉరితాడు వేసుకొని నిరసన తెలుపుతున్న యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - యంత్రాంగం

స్పెషల్ టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా డిఇఒ, కలెక్టరేట్ల ఎదుట ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులు మంగళవారం ఆందోళన చేపట్టారు. 40 శాతం అర్హత మార్కులతో ఆఫ్ లైన్ లో పరీక్ష నిర్వహించాలని, విద్యాహక్కు చట్టంలో సెక్షన్ 23(1)కు సవరణ చేయాలని, మాథ్స్, సైన్స్ టీచర్లకు వారి సబ్జెక్టుల్లోనే పరీక్ష నిర్వహించాలని నినదించారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

విజయనగరం, పార్వతీపురం కలెక్టరేట్ల వద్ద ఉపాధ్యాయులు ధర్నాలు చేశారు. పార్వతీపురంలో యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన్ రావు మాట్లాడుతూ...అన్ని అర్హతలతో వృత్తిలోకి వచ్చిన ఉపాధ్యాయులకు ఇప్పుడు టెట్ నిర్వహించడం సరికాదన్నారు. బోధన నుంచి తప్పించి వారిలో నైతిక స్థైర్యం దెబ్బతీసే విధంగా టెట్ పరీక్ష ఉందని విమర్శించారు. టెట్ ను రద్దు చేస్తూ తమిళనాడు అసెంబ్లీలో తీర్మానం చేశారని, మన రాష్ట్రంలో కూడా తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. టెట్ రద్దు చేయకుంటే సెప్టెంబర్ మూడున విద్యా శాఖ మంత్రి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈనెల ఆఖరు వరకు అన్ని గ్రామాల్లో సైకిల్ యాత్ర నిర్వహించి సెప్టెంబర్ మూడున 'చలో విజయవాడ' కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు తెలిపారు.

కడప కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నానుద్దేశించి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. లక్ష్మీరాజా మాట్లాడుతూ...ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు 40 శాతం అర్హత మార్కులతో, ఆఫ్ లైన్ విధానంలో పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు చేసిన విజ్ఞప్తిని రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రమూ పరిగణలోకి తీసుకోకుండా పాత విధానాన్నే కొనసాగిస్తూ స్పెషల్ టెట్ పేరుతో నోటిఫికేషన్ జారీ చేయడం సహేతుకమైన చర్య కాదన్నారు.

కృష్ణా జిల్లా డిఇఒ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన కార్యక్రమంలో యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ఏ ఉమామహేశ్వరావు మాట్లాడుతూ..

దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఉపాధ్యాయులు పదవీ విరమణకు చేరువలో మళ్లీ పరీక్ష రాయాల్సి రావడం ఇబ్బందికరమన్నారు.కొత్త ఉద్యోగార్థులకు వర్తించే అర్హత మార్కులనే సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు వర్తింపజేయడం సరికాదన్నారు. మ్యాథమెటిక్స్, సైన్స్ ఉపాధ్యాయులకు ఉమ్మడి పరీక్ష కాకుండా ఎవరి సబ్జెక్టులో వారికి పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 26 నుంచి 30 వరకు జిల్లాల్లో బైక్ ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు, సెప్టెంబర్ 3న చలో విజయవాడ నిర్వహిస్తామన్నారు. మంత్రి స్పందించకపోతే సెప్టెంబర్ నాలుగు నుంచి రాష్ట్ర కేంద్రంలో నిరవధిక నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు.

ఒంగోలులో యుటిఎఫ్ జిల్లా కార్యాలయం నుంచి కలెక్టరేట్ కార్యాలయం వరకు ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. రవి మాట్లాడుతూ...ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులను స్పెషల్ టెట్ నుంచి పూర్తిగా మినహాయించాలని డిమాండ్ చేశారు.విశాఖ నగరంలోని జివిఎంసి గాంధీ విగ్రహం, అనకాపల్లి జిల్లా కేంద్రంలోని డిఇఒ కార్యాలయం ఎదుట నిరసనలు తెలిపారు. పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరంలో విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం డిఇఒ శ్రీరామచంద్రమూర్తికి వినతిపత్రం అందజేశారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో నిరసన తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని డిఇఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డిఇఒకు వినతిపత్రం అందజేశారు.

తిరుపతి ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌ఎస్ నాయుడు మాట్లాడుతూ...మండల స్థాయి నుండి కేంద్ర స్థాయి వరకు ఇప్పటికే అనేక రకాలైన పోరాటాలు చేసినప్పటికీ ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేదని తెలిపారు. చిత్తూరు జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జివి రమణ పాల్గొన్నారు. అనంతరం డిఇఒ కార్యాలయ ఎఒకు వినతి పత్రం అందించారు.

బంధన్ బ్యాంక్ 2,000 శాఖలకు విస్తరణ

చెన్నయ్ : బంధన్ బ్యాంక్ 11వ వార్షికోత్సవం సందర్భంగా చెన్నయ్ ఎగ్మూర్‌లో తన 2,000వ శాఖను ప్రారంభించింది. మైక్రోఫైనాన్స్ ఖాతాదారుల కోసం ఆధార్ ఆధారిత ఆన్‌బోర్డింగ్, బహుభాషా మద్దతుతో ఎంబంధన్ లైట్ మొబైల్ అప్లికేషన్‌ను కూడా అందుబాటులోకి తెచ్చింది. దేశవ్యాప్తంగా వ్యక్తులు, వ్యాపారాలకు సమ్మిళిత బ్యాంకింగ్ సేవలు అందించడమే తమ లక్ష్యమని ఎండి, సిఇఒ పార్థ ప్రతిమ్ సేన్‌గుప్తా తెలిపారు.

31న నౌకాదళంలోకి 'నిపుణ్'

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

భారత నౌకాదళంలో మరో కీలక స్వదేశీ నౌక చేరనుంది. నిస్తార్ తరగతికి చెందిన రెండో డైవింగ్ సపోర్ట్ వెసల్ 'నిపుణ్'ను ఈ నెల 31న నౌకాదళంలోకి అధికారికంగా ప్రవేశపెట్టనున్నారు. ఈ నౌక చేరికతో భారత నౌకాదళ లోతైన సముద్ర డైవింగ్, నీటి అడుగున సహాయక కార్యకలాపాల సామర్థ్యం మరింత బలోపేతం కానుంది.

విశాఖపట్నంలోని హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (హెచ్‌ఎస్‌ఎల్) స్వదేశీ పరిజ్ఞానంతో నిపుణ్‌ను రూపొందించి నిర్మించింది. రక్షణ రంగంలో స్వావలంబన దిశగా దేశం సాధిస్తున్న పురోగతికి ఈ నౌక నిర్మాణం మరో ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుంది. విస్తృత స్థాయి పరికరాల అమరిక, పరీక్షలు పూర్తయిన అనంతరం నిపుణ్ ను జులై 30న భారత నౌకాదళానికి అప్పగించారు.

డైవింగ్, నీటి అడుగున వివిధ కార్యకలాపాలకు అనుగుణంగా నిపుణ్‌ను ప్రత్యేకంగా రూపొందించారు. ఆధునిక డైవింగ్ వ్యవస్థలు, అండర్‌వాటర్ ఇంటర్వెన్షన్ సామర్థ్యాలతో కూడిన ఈ నౌక సముద్రంలో క్లిష్ట పరిస్థితుల్లో పనిచేసే డైవర్లకు దీర్ఘకాలిక సహాయాన్ని అందించగలదు. జలాంతర్గామి రక్షణ కార్యకలాపాలకు కూడా పెంచనుంది.

ఆధునిక నావిగేషన్, ప్లాట్‌ఫామ్ మేనేజ్‌మెంట్, కచ్చితమైన స్థానం నిర్వహణ వ్యవస్థలతో పాటు డైవింగ్, నీటి అడుగున జోక్యం, వైద్య సహాయానికి అవసరమైన ప్రత్యేక సదుపాయాలు నిపుణ్‌లో ఉన్నాయి.

నిపుణ్ నౌక చిహ్నం ప్రత్యేకత

నిపుణ్ నౌక క్రెస్ట్‌ను డైవింగ్ సపోర్ట్‌ను ప్రతిబింబించేలా రూపొందించారు. అందులోని 'తిమింగలం' సముద్రంలో అత్యంత లోతుకు వెళ్లి ఎక్కువసేపు నీటిలో ఉండగల సామర్థ్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ఇది దీర్ఘకాలిక కార్యకలాపాలు, సహనం, నిరంతర సేవకు సంకేతం. క్రెస్ట్ లోని 'ఆధునిక డైవింగ్ హెల్మెట్' డైవర్‌ను, అతని భద్రతకు అవసరమైన ఆధునిక డైవింగ్, లైఫ్ సపోర్ట్ వ్యవస్థలను సూచిస్తుంది. తిమింగలం, డైవింగ్ హెల్మెట్ కలయికగా నిపుణ్ నౌక డైవర్లను సముద్రపు లోతుల్లోకి తీసుకెళ్లడం, అక్కడ వారికి సహకారం అందించడం, సురక్షితంగా తిరిగి తీసుకురావడం అనే ప్రధాన బాధ్యతను ప్రతిబింబిస్తుంది. నైపుణ్యం, సహనం, వృత్తిపరమైన నిబద్ధతను ఈ క్రెస్ట్ చాటిచెబుతుంది.

సిఆర్‌డిఎ డైరెక్టరు చెన్నకేశవరావు బదిలీ

- కమిషనర్ దగ్గర రిపోర్టు చేయాలని ఆదేశాలు
- పూలింగ్ సరిగ్గా జరగడం లేదని ఆగ్రహం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎపిసిఆర్‌డిఎలో రెండోదశ భూ సమీకరణ పథకంలో డైరెక్టరుగా పనిచేస్తున్న బివిఎల్ చెన్నకేశవరావును బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో పులిచింతల భూసేకరణ పథకం అధికారిగా ఉన్న గాయత్రిదేవిని నియమించారు. ల్యాండ్ పూలింగులో అనుభవం ఉందని కోరిమరీ తెచ్చుకున్న చెన్నవేశవరావును బదిలీ చేయడం, పోస్టింగు ఇవ్వకుండా కమిషనర్ వద్ద రిపోర్టు చేయాలని ఆదేశించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఈ నెల 22న ఆర్‌సి నెంబరు 143/2026 ఆదేశాలిచ్చారు. పూలింగులో ఎంతో అనుభవం ఉన్న వ్యక్తిని ఉన్న పళంగా బదిలీ చేయడంపై అధికారుల్లోనూ చర్చ జరుగుతోంది. ల్యాండ్స్ డైరెక్టరుగా ఉన్న వసంతరాయుడు కూడా స్వయంగా వెళ్లిపోయారు. నలుగురిలో ఉన్నతాధికారి తిట్టడంతో మనోవేదనకు గురై వసంతరాయుడు వెళ్లిపోయారని అప్పట్లో చర్చ జరిగింది. అలాగే రెండోదశ పూలింగుకు ఇన్‌ఛార్జిగా ఉన్న చెన్నకేశవరావును పనిపైనా సమీక్ష సమయంలో ఉన్నతాధికారి పనిబాగోలేదని, పూలింగు సరిగ్గా జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. చెన్నకేశవరావు గతంలోనే రిటైరయ్యారు.

కాంట్రాక్టు పద్ధతిలో మరలా బాధ్యతల్లోకి తీసుకున్నారు. ప్రస్తుతం 6,400 ఎకరాల వరకూ పూలింగు పూర్తయింది. ఇంకా రావాల్సి ఉంది. అనుకున్నంత స్థాయిలో పూలింగు జరగడం లేదని ఉన్నతాధికారులు ఆగ్రహంతో ఉన్నప్పటికీ ప్రస్తుతం ఏడు గ్రామాల్లో కాంపిటెంట్ అథారిటీలుగా రెగ్యులర్ అధికారులే ఉన్నారు. వారు రిటైరైన చెన్నకేశవరావు మాటను లెక్కచేయడం లేదనే అభిప్రాయమూ ఉంది. దీనిపై అనేకసార్లు ఆయన కూడా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై చర్చ నడుస్తున్న సమయంలోనే సిఆర్‌డిఎలో ఈ నెల 8న రిపోర్టు చేసిన గాయత్రి దేవికి బాధ్యతలు అప్పగించారు.

సమావేశంలో పాల్గొన్న డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై రాము, జి రామన్న

యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలి

- ఒకటి నుంచి నెల్లూరులో డివైఎఫ్ఐ రాష్ట్ర మహాసభ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనే ధ్యేయంగా సెప్టెంబరు ఒకటి నుంచి మూడో తేదీ వరకు నెల్లూరులో నిర్వహించనున్న డివైఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. మంగళవారం విజయవాడ బాలోత్సవ భవన్‌లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై రాము, జి రామన్న మాట్లాడారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఎంతోకాలంగా ఎదురుచూసిన జాబ్ కేలండర్‌లో కేవలం 10,060 పోస్టులు ప్రకటించడం తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. మంత్రి లోకేష్ పాదయాత్ర సందర్భంగా ఖాళీ పోస్టులన్నింటినీ భర్తీ చేస్తామని, ప్రతియేటా జాబ్ కేలండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పటి వరకు సుమారు 16 వేల పోస్టులతో ఒక్క డిఎస్‌సి నోటిఫికేషన్ మినహా ఇతర నియామకాలు చేపట్టలేదని విమర్శించారు. నిరుద్యోగ భృతి ఊసే ఎత్తడం లేదన్నారు. ఎస్‌ఐ, పోలీస్ కానిస్టేబుల్ పోస్టులను 11,639 పెంచకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. డిఎస్‌సి పోస్టుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ నోటిఫికేషన్లు విడుదల చేయకపోవడంతో నిరుద్యోగులు నష్టపోతున్నందున ఉద్యోగాల వయోపరిమితిని 47 ఏళ్లకు పెంచాలని కోరారు. పరిశ్రమల ఏర్పాటు పేరుతో పెద్ద కార్పొరేట్ సంస్థలకు వేలాది ఎకరాల భూములు సేకరించి ఇస్తున్నా, స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించడం లేదని విమర్శించారు. స్థానికంగా ఏర్పాటు చేస్తున్న పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగాలను స్థానిక యువతకే కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన హామీల అమలు, ఖాళీ పోస్టుల భర్తీ, యువతను నాశనం చేస్తున్న డ్రగ్స్, గంజాయి మాఫియా నిర్మూలన కోసం రాబోయే కాలంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యాన ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. యువత హక్కులు, ఉద్యోగ, ఉపాధి కల్పన వంటి అంశాలపై నెల్లూరు రాష్ట్ర మహాసభల్లో విస్తృతంగా చర్చిస్తామని చెప్పారు. నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరనాల శివకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కెఎఫ్ బాబు, రాష్ట్ర కమిటీ సభ్యులు నరసింహ, అబ్దుల్లా, రాఘవేంద్ర, చిన్ని, శివ, పిచ్చయ్య, కృష్ణకాంత్, ఆంజనేయరాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నాలెడ్జ్ హబ్‌గా రాజధాని అమరావతి

- జనవరిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు ప్రారంభం : మంత్రి నారాయణ

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

క్వాంటం కంప్యూటింగ్ భవన నమూనాలను చూపుతున్న మంత్రి నారాయణ

అమరావతిని నాలెడ్జ్ హబ్‌గా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. హైదరాబాద్‌ను ఐటి హబ్‌గా అభివృద్ధి చేసిన తరహాలో అమరావతిని క్వాంటం కంప్యూటింగ్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. అమరావతిలో నిర్మిస్తున్న క్వాంటం కంప్యూటింగ్ భవన నిర్మాణ పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ క్వాంటం వ్యాలీ మిషన్‌లో భాగంగా సుమారు 45,216 చదరపు అడుగుల విస్తీర్ణంలో క్వాంటం కంప్యూటింగ్ భవనాన్ని నిర్మిస్తున్నట్లు మంత్రి చెప్పారు. 'రూమ్ విథిన్ రూమ్' కాన్సెప్ట్‌తో ల్యాబ్ ను రూపొందిస్తున్నామని, ఇందుకోసం జర్మన్ టెక్నాలజీని వినియోగిస్తున్నామని, క్వాంటం చిప్‌లను అత్యంత తక్కువ ఉష్ణోగ్రతలకు చల్లబరిచేందుకు హీలియం కంప్రెసర్లు, క్రయోజెనిక్ డైల్యూషన్ రిఫ్రిజిరేటర్ వంటి అధునాతన వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. క్వాంటం కంప్యూటింగ్ వ్యవస్థకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా డ్యూయల్ యాక్టివ్ ఫీడర్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. డిసెంబర్ చివరి నాటికి క్వాంటం కంప్యూటింగ్ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, జనవరిలో ప్రారంభం దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. సెప్టెంబర్ 15 నాటికి ఎల్అండ్‌టి సంస్థ ఎంఇపి పనుల కోసం భవనాన్ని అప్పగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఒక్కో టవర్ 48 అంతస్తులతో, 202 మీటర్ల ఎత్తు ఉండేలా డిజైన్ చేసిన క్వాంటం కంప్యూటింగ్ భవనం పక్కనే రెండు భారీ టవర్లను నిర్మించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని మంత్రి చెప్పారు.

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE LIMITED
కార్పొరేట్ కార్యాలయం : 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సాయిదాపేట, చెన్నై-600015.
అనుబంధం-4-ఎ (రూల్ 8(6) నిబంధనను చూడండి)

శ్రీ.రఘు బి ఎస్ (జెఆర్‌ఎమ్) మొ.నం.: 9886273806, శ్రీ. ఎం.రామకృష్ణ మూర్తి (ఆర్‌ఎల్‌ఎమ్), మొ.నం.: 9515154512.
ఇ-వేలం మరియు విక్రయం కొరకు బహిరంగ నోటీసు (అనుబంధం-4-ఎ) (రూల్ 8 (6))

ఎవైతే, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్) దీని కార్పొరేట్ కార్యాలయం 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై - 600 015 వద్ద మరియు ప్రాంతీయ కార్యాలయం: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - 54-16-3/1, 3వ అంతస్తు, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, రోడ్ నం: 1, లయోలా కాలేజ్ మెయిన్ గేట్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520008 వద్ద ఉన్నాయిఅధీకృత అధికారి ("ఎఓ") "సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇకమీదట 'యాక్ట్') సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాల ఉపయోగించుకుంటూ క్రింద వివరించిన ఆస్తులను బకాయి మొత్తం రికవరీ కోసం తనఖా ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించేందుకు ఈ దిగువ పేర్కొన్న రుణగ్రహీతల నుండి స్వాధీనం చేసుకున్నారు.క్రింది రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ సంఖ్యలు అదే విక్రయించే హక్కుతో "ఎక్కడ ఉందో అలాగే" మరియు ఎక్కడ వుందో అలాగే"అదే ప్రాతిపదికన మరియు ఏముందో అదే ప్రాతిపదికన" బకాయిల మొత్తం వసూలు కొరకు ఈ విక్రయం దిగువ సంతకందారైన అధికారిచే www.bankeauctionwizard.com ద్వారా ఇ-వేలం ప్లాట్‌ఫారం పద్ధతిలో నిర్వహించబడుతుంది.

ఆస్తి తనిఖీ తేదీ : 01.10.2026, ఉ.11.00 గం.- 14.00 గం.
ఇ వేలం తేదీ/సమయం : 09.10.2026, ఉ.11.00 గం.-13.00 గం.
ఇఎమ్‌డి చివరి తేదీ : 08.10.2026, సా.5 గం. వరకు
బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

	రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీత(లు)/హామీదారు(లు)	స్వాధీనత తేదీ / డిమాండ్ నోటీస్ తేదీ మరియు మొత్తం	రిజర్వు ధర / బయానా మొత్తం (ఇఎమ్‌డి)	మొత్తం బకాయి
1	1 శ్రీ. గొజ్జిమి శివ కుమార్ తండ్రి.జి.రామ కృష్ణ నివాసం ఇంటి నం: 17-138, అటకర స్ట్రీట్, యెమ్మిగనూరు (గ్రామం మరియు మండలం) కర్నూలు జిల్లా- 518360 ... రుణగ్రహీత. 2. శ్రీ గొజ్జిమి బసవరాజు తండ్రి.జి.రామకృష్ణ నివాసం ఇంటి నం: 106, బి ఎల్ ప్యారడైజ్, గ్రీన్ గ్లోన్‌లేఅవుట్, బెల్లందూర్, బెంగళూరు దక్షిణ, కర్నాటక రాష్ట్రం- 560103 ...సహ-రుణగ్రహీత. 3. శ్రీ గొజ్జిమి హేమంతరాజు తండ్రి.జి.రామకృష్ణ ఇంటి నం: 106, బి ఎల్ ప్యారడైజ్, గ్రీన్ గ్లోన్ లేఅవుట్, బెల్లందూర్, బెంగళూరు దక్షిణ, కర్నాటక రాష్ట్రం-560103 .... సహ రుణగ్రహీత. 4. శ్రీ గొజ్జిమి రామకృష్ణ తండ్రి జి. నాగప్ప నివాసం ఇంటి నం: 17-138, అటకర వీధి యెమ్మిగనూర్ (గ్రామం మరియు మండలం) కర్నూలు జిల్లా- 518360 ఎల్ఎఎన్ నంబర్:AP/KUR/KURL/A000000231	09.04.2026 / డిమాండ్ నోటీస్ తేదీ మరియు మొత్తం 07.01.2026 మరియు రూ. 5,98,318/- (ఐదు లక్షల తొంబై ఎనిమిది వేల మూడు వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే)	Rs.25,60,000 / Rs. 2,56,000/-	20/08/2026 నాటికి రూ. 5,34,856/-
	స్థిరాస్తి యొక్క వివరణ: కర్నూలు జిల్లా, యెమ్మిగనూరు సబ్-రిజిస్ట్రేషన్ పరిధిలోని ప్రస్తుతం యెమ్మిగనూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఈ ఇల్లు, సర్వే నం: 321/1 పైకి వేల్.పి.నం: - లోని ప్లాట్ నంబర్‌లో నిర్మించబడింది. దీని ఇంటి నంబర్లు: 10/194 (పాతది), 17/59 (కొత్తది), 17/137, 17/138 (ప్రస్తుతవి). కొలతలు: తూర్పు-పడమర: 27 అడుగులు, ఉత్తర-దక్షిణం: 27 అడుగులు; విస్తీర్ణం: 729 చదరపు అడుగులు లేదా 81 చదరపు గజాలు. భవన ప్లింత్ ఏరియా : 1458 చదరపు అడుగులు. సరిహద్దులు:- తూర్పు: రోడ్డు పడమర: బీపే మహలింగప్ప ఇల్లు ఉత్తరం: ఓని రాస్తా అవలా చీపే పెద్ద మహలింగప్ప ఇల్లు దక్షిణం దక్షిణం : బసవరాజు ఇల్లు			
2	1 శ్రీ గుండ్ల వెంకట సుబ్బయ్య తండ్రి. జి.వెంకట సుబ్బ రాయుడు ... రుణగ్రహీత .2. శ్రీమతి గుండ్ల వాణి భర్త. గుండ్ల వెంకట సుబ్బయ్య .... సహ రుణగ్రహీత. అందరి నివాసం: 15-62 ఎ, బొల్లెదుల వీధి సంద్యాల (గ్రామం మరియు మండలం)కర్నూల్ జిల్లా- 518501 లాన్ నంబర్:AP/KUR/KURL/A000000787	09.04.2026 / డిమాండ్ నోటీస్ తేదీ మరియు మొత్తం 07.01.2026 మరియు రూ. 19,35,628/- (పందొమ్మిది లక్షల ముప్పై ఐదు వేల ఆరు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే)	Rs.59,00,000/- / Rs.5,90,000/-	20/08/2026 నాటికి రూ. 22,01,064/-
	స్థిరాస్తి యొక్క వివరణ: నంద్యాల పట్టణం మరియు జిల్లా, నంద్యాల మున్సిపల్ పరిధిలోని మూలసాగరం గ్రామం, శ్యామ్ నగర్‌లో ఉన్న ఆస్తి వివరాలు: ఇంటి నం. 26-608-జి,(మూల్యాంకనం నం. 1017013174), సర్వే నం. 673లో విస్తరించి ఉన్న 185.76 చదరపు గజాల స్థలం మరియు 1665 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన భవనం. దీని సరిహద్దులు:- తూర్పు: బి. ఖాదర్ హుస్సేన్ వారి ఖాళీ స్థలం; పడమర: మజ్జిగ పుల్లయ్య వారి స్థలం; ఉత్తరం: మహమ్మద్ హనీఫ్ మరియు ఇతరులు విక్రయించిన పునాది దక్షిణం: 4 అడుగుల వెడల్పు గల రాస్తా మరియు మహమ్మద్ జుబైర్ వారి స్థలం.			
3	1 శ్రీ. పర్వపు మార్క్ తండ్రి. పి.జక్కరయ్య ... రుణగ్రహీత 2. శ్రీ. పర్వపు శాంతి సుధ భర్త. పర్వపు మార్క్.... సహ రుణగ్రహీత అందరి నివాసం ఇంటి నం: 28-1613-సి, పాత గూడ్స్ షెడ్ ఆర్.ఎస్.రోడ్, సంద్యాల (గ్రామం మరియు మండలం)కర్నూల్ జిల్లా- 518501 ఎల్ఎఎన్ నెం: AP/KUR/KURL/A000000691	09.04.2026 / డిమాండ్ నోటీస్ తేదీ మరియు మొత్తం 07.01.2026 మరియు రూ. 12,55,689/- (పన్నెండు లక్షల యాభై ఐదు వేల ఆరు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే)	Rs.43,61,000/- / Rs.4,36,100/-	20/08/2026 నాటికి రూ. 13,84,693/-
	స్థిరాస్తి యొక్క వివరణ: కర్నూలు జిల్లా, నంద్యాల మండలం, మూలసాగరం గ్రామం, సర్వే నం. 635/3లో ఉన్న మొత్తం 235.99 చదరపు గజాల ఖాళీ స్థలంలో, 117.99 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలం నంద్యాల ఎస్.ఆర్.ఓ., ఆర్.ఓ కర్నూలు డాక్యుమెంట్ నం. 4337/2011 ద్వారా నమోదైన అమ్మకపు పత్రం ప్రకారం. దీని సరిహద్దులు: తూర్పు:అచార్ నాగమ్మ గారి ఖాళీ స్థలంలోని గుడిసె; పడమర: విక్రేత యొక్క భూమి; ఉత్తరం: 18 అడుగుల వెడల్పు గల రహదారి; దక్షిణం: కోదండ రామస్వామి వారి దేవాదాయ శాఖ భూమి.			

చెల్లింపు విధానం: అన్ని చెల్లింపులూ హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట విజయవాడలో చెల్లింపు జరిగే విధంగా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా.. ఖాతా వివరాలు: ఎ. ఖాతా పేరు: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్,. బి. బ్యాంక్ పేరు:హెచ్‌డిఎఫ్‌సి, ఎకౌంట్ నం: పైన ఇవ్వబడింది, డి) ఐఎఫ్ఎస్‌సి కోడ్ : HDFC0004989.

అన్‌లైన్ ఇ-వేలం విక్రయం యొక్క నియమాలు & నిబంధనలు :
1. ఈ ఆస్తి మొత్తం 'ఎక్కడ వుందో అలాగే' 'ఏదైతే వుందో' మరియు రికోర్స్ లేకుండా', అన్న ప్రాతిపదికపై విక్రయించబడుతోంది. అందువల్ల దీనికి ఎటువంటి వారంటీలు, మినహాయింపులు వుండవు. 2. ఇ-వేలం నోటీసులో పేర్కొన్న ఆస్తి వివరములు (విస్తీర్ణం, కొలతలు) అన్ని సెక్యూర్డ్ క్రెడిటార్ కు తెలిసిన సమాచారం మేరకు ప్రకటించబడినవి. ఇందులో తప్పొప్పులకు సెక్యూర్డ్ క్రెడిటార్ జవాబుదారీ కాదు. వాస్తవ విస్తీర్ణం, కొలతలు వేరుగా వుండవచ్చు. 3. సెక్యూర్డ్ క్రెడిటార్ జారీ చేస్తున్న ఈ ఇ-వేలం నోటీసు సాధారణ ప్రజలు తమ బిడ్లు దాఖలు చేయటానికి ఆహ్వానమే తప్ప సెక్యూర్డ్ క్రెడిటార్ తరఫున ఎటువంటి హామీ, కానీ అంగీకారం కానీ వుండదు. ఆసక్తి కలిగిన బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటార్ వద్ద వున్న యాజమాన్య హక్కుల కాపీలను పరిశీలించుకోవాలసిందిగా సూచించబడుతున్నారు. దీనితో పాటు బిడ్‌లు దాఖలు చేయటానికి ముందు ఆస్తి యాజమాన్య హక్కులు, ప్రస్తుత పరిస్థితి, క్లెయిమ్‌లు, ఆస్తిని ప్రభావితం చేసే బకాయిల వంటి అంశాలను సొంత పూచీకత్తుతో విచారించుకోవలెను. 4. వేలం/బిడ్డింగ్ కేవలం ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ పద్ధతిలో https://bankauctions.in ద్వారా లేదా ఇ-వేలం వేదిక ద్వారా మొత్తం వేలం ప్రక్రియ ఏర్పాటు చేసి సమన్వయం చేసుకునే సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్.సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వేదిక ద్వారా మాత్రమే నిర్వహించబడుతుంది.5. బిడ్డర్లు వారి ఇష్టం వచ్చిన ప్రదేశం నుండి ఇవేలంలో పాల్గొనవచ్చును. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ తనకు తానుగా సిద్ధం చేసుకోవాల్సి వుంటుంది. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ ప్లాట్‌ఫార్మ్, సిస్టమ్ క్రాష్, విద్యుత్ సరఫరా వైఫల్యం వంటి సమస్యలకు సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించబోరు. 6. పూర్తి వివరాలు, సహాయం, ఇ-వేలం కోసం ఆన్‌లైన్ బిడ్డింగ్, తదితర అంశాలపై ఆసక్తి కలిగిన బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్.మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నం. 68, 3వ అంతస్తు, సెక్టార్ 44, గుర్గావ్, హర్యానా - 122003 (సంప్రదించవలసిన నంబర్లు 7291981124, 25, 26) ఇ మెయిల్ : Support@bankeauctions.com, శ్రీ.పి. ధరణి కృష్ణ మొబైల్ 9948182222. ఇమెయిల్: andhra@c1india.com 7. ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన బిడ్డర్లు తిరిగి వాపసు ఇచ్చే దరావతు ఇఎండి) పైన పేర్కొన్న రిజర్వ్ ధరలో 10 శాతం మొత్తాన్ని హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ పేరుతో చెల్లించే విధంగా 05-జూన్-2023 లోగా డిమాండ్ డ్రాఫ్ట్/ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా డిపాజిట్ చేయాల్సి వుంటుంది. 8. ఇ-వేలంలో పాల్గొనడానికి, ఆసక్తి గల బిడ్డర్లు పైన పేర్కొన్న 'రిజర్వ్ ధర'లో 10% మొత్తాన్ని వాపసు పొందగలిగిన ఇఎమ్‌డిగా చెల్లించాలి. ఈ మొత్తాన్ని "హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరిట డిడి/నెఫ్ట్/ఆర్‌టిజిఎస్ ద్వారా 08-అక్టోబర్-2026 నాటికి లేదా అంతకు ముందే చెల్లించాల్సి ఉంటుంది. 9. బిడ్డు వేయాలనుకునేవారు, సరిగ్గా పూరించిన బిడ్ ఫారం (ఫార్మాట్ https://www.bankeauctions.com లో లభిస్తుంది) తో పాటు, ఇఎమ్‌డి చెల్లింపు కోసం డిమాండ్ డ్రాఫ్ట్‌ను జతచేసి, ఒక సీల్ కవర్‌లో ఈ క్రింది చిరునామాకు పంపాలి: అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్రాంతీయ కార్యాలయం, డోర్ నెం. 54-16-3/1, 3వ అంతస్తు, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, రోడ్ నెం:1, లయోల కాలేజ్ మెయిన్ గేట్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008. చివరి తేదీ 08-అక్టోబర్-2026, సాయంత్రం 05:00 గంటలలోపు. సీల్ చేసిన కవరుపై, పైన పేర్కొన్న ఆస్తికి సంబంధించిన మరియు పైన పేర్కొన్న రుణ ఖాతా నంబరుకు సంబంధించిన 'ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి బిడ్' అని స్పష్టంగా రాయాలి. 10. ఇఎమ్‌డితో కూడిన బిడ్‌లను సమర్పించడానికి నిర్ణయించిన గడువు ముగిసిన తర్వాత, అధీకృత అధికారి తనకు అందిన బిడ్‌లను పరిశీలిస్తారు. ఆ తర్వాత, అర్హులైన బిడ్డర్ల (అంటే రిజర్వ్ ధర కంటే ఎక్కువ ధరకు బిడ్ వేసి, నిర్ణీత ఇఎమ్‌డిని సెక్యూర్డ్ క్రెడిటర్‌కు చెల్లించిన వారు) వివరాలను 'మెసర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్' అనే సర్వీస్ ప్రొవైడర్‌కు తెలియజేస్తారు. తద్వారా, 'ఇ-వేలం అమ్మకంలో' పేర్కొన్న తేదీ మరియు సమయంలో జరిగే ఆన్‌లైన్ వేలం ప్రక్రియలో కేవలం ఆ అర్హులైన బిడ్డర్లు మాత్రమే పాల్గొనేలా సర్వీస్ ప్రొవైడర్ చర్యలు తీసుకుంటారు. 11. అర్హత కలిగిన బిడ్డర్ల మధ్య జరిగే పరస్పర బిడ్డింగ్, వారు సమర్పించిన అత్యధిక బిడ్ మొత్తం నుండి ప్రారంభమవుతుంది. ఈ పరస్పర బిడ్డింగ్ ప్రక్రియలో, ఒక్కోసారి 10 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపులు ఉంటాయి; అంటే, చివరి పొడిగింపు సమయం నుండి 10 నిమిషాల లోపు ఏదైనా బిడ్ సమర్పించబడితే, ఇ-వేలం గడువు సమయం ప్రతిసారీ 10 నిమిషాల చొప్పున స్వయంచాలకంగా పొడిగించబడుతుంది. 12. ఒకసారి సమర్పించిన బిడ్‌లను రద్దు చేయడం లేదా ఉపసంహరించుకోవడం జరగదు. బిడ్డర్‌కు కేటాయించిన యూజర్ ఐడి ద్వారా చేయబడిన అన్ని బిడ్‌లు ఆ బిడ్డర్ స్వయంగా చేసినట్లుగా పరిగణించబడతాయి. 13. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, అత్యధిక బిడ్ వేసిన వ్యక్తి, తాను కోట్ చేసిన తుది బిడ్ మొత్తాన్ని ఇ-మెయిల్ (auction@hindujahousingfinance.com) ద్వారా హిందూజా హౌసింగ్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి (శ్రీ సి. నాగ నరసింహులు - 9885649400, వి. మస్తాన్ వలి - 8885602419, ఎం. రామకృష్ణ మూర్తి - 9515154512; చిరునామా: డోర్ నం. 51/12-12-ఇ3, 2వ అంతస్తు, తిలక్ నగర్, రెవెన్యూ కాలనీ, విద్యుత్ భవన్ ఎదురుగా, యూనియన్ బ్యాంక్ పైన, కర్నూలు పట్టణం మరియు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 518003) మరియు సర్వీస్ ప్రొవైడర్‌కు తెలియజేయాలి. ఇ-వేలం ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడిన వ్యక్తి తీసుకోవాలి. 14. వేలం తనకే ఖరారైన రోజున, విజేత అయిన బిడ్డర్ (ఇఎమ్‌డితో సహా) బిడ్ మొత్తంలో 25% మొత్తాన్ని జమ చేయాలి; అలాగే, మిగిలిన 75% మొత్తాన్ని 'హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్' పేరిట డిడి/పే ఆర్డర్/ఆర్‌టిజిఎస్/చెక్ ద్వారా అమ్మకం జరిగిన తేదీ నుండి 15 రోజులలోపు చెల్లించాలి.15. నిర్ణీత గడువులోగా విజేత అయిన బిడ్డర్ / వేలం కొనుగోలుదారు పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైతే, ఆ అమ్మకం రద్దు చేయబడుతుంది, ఇప్పటికే చెల్లించిన మొత్తం (ఇఎమ్‌డితో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆ ఆస్తిని తిరిగి అమ్మకానికి ఉంచుతారు. 16.విజయవంతమైన బిడ్డర్ అభ్యర్థన మేరకు, మిగిలిన బిడ్ మొత్తాన్ని జమ చేయడానికి, అధికారిక అధికారి తన సంపూర్ణ విచక్షణాధికారం మేరకు లిఖితపూర్వకంగా అదనపు సమయాన్ని మంజూరు చేయవచ్చు.17. విజయవంతమైన బిడ్డర్ (వేలంలో గెలిచిన వ్యక్తి), అమ్మకం ధరలో 1% మొత్తాన్ని టిడిఎస్‌గా చెల్లించి, ఆ టిడిఎస్ ధృవీకరణ పత్రాన్ని అధీకృత అధికారికి సమర్పించాలి. అలాగే, అధీకృత అధికారి ఆఫర్‌ను ఆమోదించిన 15 పని దినాలలోపు (లేదా అధీకృత అధికారి తగినదని భావించి పొడిగించిన గడువులోపు), ఇఎమ్‌డిని సర్దుబాటు చేసుకుని, అమ్మకం ధరలో ఒక్క (1%) మినహాయించగా మిగిలిన పూర్తి మొత్తాన్ని చెల్లించాలి; లేనిపక్షంలో, ఆ 'ఎర్నెస్ట్ మనీ డిపాజిట్' (ఇఎమ్‌డి) జప్తు చేయబడుతుంది. 18. పురపాలక / పంచాయతీ అమ్మకపు ధృవీకరణ పత్రం జారీ చేయడానికి ముందు, విజయవంతమైన బిడ్డర్ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏవైనా ఉంటే) మరియు ఇతర అధికార సంస్థల బకాయిలు (ఏవైనా ఉంటే) చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్‌లు వేయాలి.19. పూర్తి కొనుగోలు ధర / బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసి, అన్ని పన్నులు / ఛార్జీల చెల్లింపుకు సంబంధించిన అవసరమైన రుజువును సమర్పించిన తర్వాత మాత్రమే, విజయవంతమైన బిడ్డర్ పేరిట అధీకృత అధికారి అమ్మకపు ధృవీకరణ పత్రాన్ని జారీ చేస్తారు. 20. రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరియు ఇతర అనుబంధ ఛార్జీలతో సహా వర్తించే చట్టపరమైన ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. 21. అధికారం కలిగిన అధికారి ఎటువంటి కారణం చూపకుండానే ఇ-వేలం అమ్మకపు ప్రక్రియను వాయిదా వేయవచ్చు లేదా రద్దు చేయవచ్చు. ఒకవేళ నిర్ణయించిన అమ్మకపు తేదీకి 30 రోజుల కంటే ముందుగానే ఈ-వేలం ప్రక్రియను తర్వాతి తేదీకి వాయిదా వేస్తే, ఆ వివరాలను సేవా ప్రదాత వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడతాయి. 22. అధికారం కలిగిన అధికారి నిర్ణయం అంతిమం, కట్టుబడి ఉండవలసినది మరియు ప్రశ్నించలేనిది. 23. బిడ్‌లను సమర్పించిన బిడ్డర్లందరూ ఇ-వేలం విక్రయానికి సంబంధించిన నిబంధనలు మరియు షరతులను చదివి, అర్థం చేసుకున్నారని మరియు వాటికి కట్టుబడి ఉంటారని భావించబడుతుంది. 24. మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి అధీకృత అధికారులను సంప్రదించండి: శ్రీ సి. నాగ నరసింహులు (మొబైల్ నం. 9885649400), వి. మస్తాన్ వలి (8885602419), ఎం. రామకృష్ణ మూర్తి (9515154512). 25. పైన పేర్కొన్న తేదీ మరియు ప్రదేశంలో వేలం నిర్వహించడం గురించి, 'సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002'లోని నియమం 8(6) ప్రకారం, పైన పేర్కొన్న రుణ ఖాతాకు సంబంధించిన రుణగ్రహీత / తాకట్టుదారు / తనఖాదారులకు ఈ ప్రకటన 30 (ముప్పై) రోజుల నోటీసుగా కూడా పరిగణించబడుతుంది.

ప్రత్యేక గమనిక/సూచన: బిడ్డింగ్ చివరి నిముషాలు/సెకండ్లలో బిడ్డర్లు తమ వ్యక్తిగత ఆసక్తి మేరకు తప్పుకొవచ్చు. ఇటువంటి సందర్భాలలో బిడ్డర్ వైపు నుండి జరిగే లోపాలు/వైఫల్యాలు(ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం) వంటి వాటికి హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లేదా సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించదు. ఇటువంటి పరిస్థితులను తప్పించుకోటానికి బిడ్డర్లు విద్యుత్ సరఫరా బ్యాకప్ వంటి అవసరమైన ఏర్పాట్లు/ప్రత్యామ్నాయాలు చేసుకోవాల్సిందిగా సూచించబడుతున్నారు. తద్వారా వారు ఈ విపరీతపరిస్థితులను అధిగమించి వేలం ప్రక్రియలో విజయవంతంగా పాల్గొనవచ్చును.

ప్రదేశం : కర్నూలు తేది : 25.08.2026 — సం/- అధీకృత అధికారి హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

HDFC BANK We understand your world
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్.
\# 40-5-4ఎ, 3వ అంతస్తు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, బిక్కల్ రోడ్, విజయవాడ - 520010.
డిమాండ్ నోటీస్

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ నుండి పొందిన రుణ సదుపాయాల తిరిగి చెల్లింపులో విఫలమై, తద్వారా వారి రుణ ఖాతా 30.04.2025 నాటికి 'నాన్-పెర్ఫార్మింగ్ అసెట్' (ఎన్‌పిఎ)గా వర్గీకరించబడిన ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు తాకట్టుదారు(ల)కు దీని ద్వారా నోటీసు ఇవ్వడమైనది. కింద సంతకం చేసిన నేను, ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ వడ్డీ అమలు చట్టం, 2002 (సదరు చట్టం) ప్రకారం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిని. సదరు చట్టంలోని సెక్షన్ 13(12) మరియు "సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ, అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం 04.10.2025న సంబంధిత రుణగ్రహీతలు, హామీదారులు మరియు తాకట్టుదారులకు వారి చివరిగా తెలిసిన చిరునామాలలో డిమాండ్ నోటీసులను జారీ చేశారు. అయితే, వాటిలో కొన్ని నోటీసులు వారికి అందకుండా తిరిగి వచ్చాయి. కావున, ఈ బహిరంగ ప్రకటన ద్వారా సదరు రుణగ్రహీతలు, హామీదారులు మరియు తాకట్టుదారులకు ఈ విషయం తెలియజేయడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత / హామీదారు పేరు మరియు చిరునామా / రుణ ఖాతా సంఖ్య	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి మొత్తం
	1. శ్రీ. పిడతల సుధాకర్, తండ్రి. శ్రీ.పిడతల నడిపెన్న, ఇంటి నం. 28-1447-ఎ1, సాదిక్ నగర్ , నంద్యాల, కర్నూలు, ఆంధ్రప్రదేశ్ 518501 (రుణగ్రహీత). 2. శ్రీమతి. పిడతల పద్మావతి , భర్త. శ్రీ. పిడతల నడిపెన్న, ఇంటి నం. 28-1447- ఎ2, సాదిక్ నగర్, నంద్యాల, కర్నూలు, ఆంధ్రప్రదేశ్ 518501. (సహ- రుణగ్రహీత/ తనఖాదారు) 3. శ్రీ. పిడతల నడిపెన్న @ పిడతల నడిపి సుబ్బరాయుడు, తండ్రి శ్రీ. పిడతల వెంకటన్న, ఇంటి నం 28 -1447-ఎ2, సాదిక్ నగర్, నంద్యాల, కర్నూలు, ఆంధ్రప్రదేశ్ 518501. (సహ-రుణగ్రహీత/తనఖాదారు) 4. ఆర్ కె సీడ్స్ ఆగ్రో ఇండస్ట్రీస్, దీని యజమాని శ్రీ శ్రీ. పిడతల సుధాకర్ ద్వారా ప్రాతినిధ్యం. డోర్ నెం 1 సర్వే నెం 317, కడప హై వే రోడ్, చాబోలు గ్రామం, నంద్యాల, కర్నూలు, ఆంధ్రప్రదేశ్ -518501. (సహ రుణగ్రహీత) రుణ ఖాతా నంబర్: 50200095222213	డిమాండ్ నోటస్ తేది 23-06-2026, డిమాండ్ నోటీసు ప్రకారం చెల్లించవలసిన మొత్తం రూ. 31,46,511.00 (ముప్పై ఒక్క లక్షల నలభై ఆరు వేల ఐదు వందల పదకొండు రూపాయలు మాత్రమే) భవిష్యత్తు వడ్డీ, అనుషంగిక ఖర్చులు మరియు తుది చెల్లింపు తేదీ వరకు వాటిపై అయ్యే వ్యయంతో సహా.
	సెక్యూర్డ్ స్థిరాస్తి యొక్క షెడ్యూల్: ఇల్లు బేరింగ్ డి.సం.28/144-ఎ1, విస్తీర్ణం 97.47 చ.గ.లు మరియు 877.23 సర్వే సం.369/ఎ1, సాదిక్ నగర్, నంద్యాల మున్సిపాలిటీ, నంద్యాల జిల్లా. 518501, ఆంధ్ర ప్రదేశ్ నంద్యాల సబ్-రిజిస్ట్రేషన్ (పత్రం సం.8115/2024) (శ్రీ. పిడతల నడిపెన్న మరియు శ్రీమతి పిడతల పద్మావతికి చెందిన ఆస్తి). సరిహద్దు: ఉత్తరం: సయ్యద్ మరూఫ్ సైట్, దక్షిణం: 9 లింకుల వెడల్పు రాస్తా, తూర్పు: షేక్ హుస్సేన్ బాషా స్థలం, పడమర: జంగాల రమేష్ స్థలం.	
	1. మదీనా ట్రేడర్స్, యజమాని శ్రీ. ఎస్. మియా బాషా ద్వారా ప్రతినిధి., డోర్ నెం 28-1057-4 బి, సాయిబాబా నగర్, నంద్యాల, కర్నూలు, ఆంధ్రప్రదేశ్ 518 501. (రుణగ్రహీత), 2. శ్రీ. షేక్. మియా బాషా, తండ్రి.శ్రీ.మొహమ్మద్ బేగ్, డోర్ నెం 28-1057-4 బి, సాయి బాబా నగర్, నంద్యాల, కర్నూలు, ఆంధ్రప్రదేశ్ 518 501. మరియు ఇక్కడ కూడా: శ్రీ. షేక్.మియా బాషా, తండ్రి. శ్రీ. మహ్మద్ బేగ్, #3/5,3/6 మరియు 3/7, మద్దిగట్ల పేట, అల్లూర్ రోడ్, నందికొట్కూరు, ఆంధ్రప్రదేశ్-,518 401. (సహ- రుణగ్రహీత/ తనఖాదారు) 3. శ్రీమతి షేక్ ప్రవీణ్, భర్త. శ్రీ. షేక్.మియా బాషా, డోర్ నెం 28-1057-4 బి, సాయి బాబా నాగర్, నంద్యాల, కర్నూలు, ఆంధ్రప్రదేశ్ 518 501. (సహ-రుణగ్రహీత) లోన్ ఖాతా సంఖ్య: ఖాతా నం. 50200044184402	23.06.2026 నాటి డిమాండ్ నోటీసు, డిమాండ్ నోటీసు ప్రకారం చెల్లించవలసిన మొత్తం 16,47,619.00 (పదహారు లక్షల నలభై ఏడు వేల ఆరు వందల పందొమ్మిది రూపాయలు మాత్రమే) భవిష్యత్తు వడ్డీ మరియు తుది చెల్లింపు తేదీ వరకు అయ్యే అనుషంగిక ఖర్చులు మరియు వ్యయాలతో సహా.
	సెక్యూర్డ్ స్థిరాస్తి యొక్క షెడ్యూల్ : కర్నూలు జిల్లా, నందికొట్కూరు పట్టణం మరియు మండలం, నందికొట్కూరు సబ్-రిజిస్ట్రేషన్ మరియు కర్నూలు డివిజన్ పరిధిలోని మద్దిగట్ల పేటలో ఉన్న ఆస్తి వివరాలు: 82.48 చదరపు గజాల విస్తీర్ణంలో 628 చదరపు అడుగుల విస్తీర్ణంతో నిర్మించబడిన నివాస గృహం (పాత ఇంటి నం. 24-61బి; కొత్త ఇంటి నెం. 3/5, 3/6 మరియు 3/7; డాక్యుమెంట్ నం. 1093/2012; యజమాని: శ్రీ షేక్ మియా బాషా). దీని సరిహద్దులు: తూర్పు : సందు రాస్తా, పడమర : రోడ్డు, ఉత్తరం: గొల్ల శ్రీనివాసులు ఇల్లు, దక్షిణం: ప్రధాన రహదారి, కొలతలు: తూర్పు-పడమర: 29 అడుగులు; ఉత్తర-దక్షిణం: 25.6 అడుగులు లేదా 82.48 చదరపు గజాలు. అంశం సంఖ్య i: కడప రాతి పలకలతో నిర్మించిన ఇంటితో కొలతలు: తూర్పు-పడమర: 18.9 అడుగులు; ఉత్తర-దక్షిణం: 20.9 అడుగులు లేదా 395.0 చదరపు అడుగులు. అంశం సంఖ్య ii: కడప రాతి పలకలతో నిర్మించిన ఇల్లు; కొలతలు: తూర్పు-పడమర: 10.0 అడుగులు; ఉత్తర-దక్షిణం: 23.3 అడుగులు లేదా 233.0 చదరపు అడుగులు. మొత్తం నిర్మాణ విస్తీర్ణం: 628 చదరపు అడుగులు. షెడ్యూల్ ఆస్తి 'అసైన్డ్ భూమి' కాదు; అలాగే ఈ ఆస్తి వక్ఫ్ బోర్డుకు చెందినది కాదు.	

ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల లోపు బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పైన పేర్కొన్న రుణగ్రహీత, తనఖాదారులు మరియు తాకట్టుదారులను కోరడమైనది. ఒకవేళ చెల్లించని పక్షంలో, 60 రోజుల గడువు ముగిసిన తర్వాత సర్ఫేసీ చట్టం, 2002లోని సెక్షన్ 13(4) ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి. సెక్యూరిటీలను విమోచించుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ 8లోని నిబంధన వైపు రుణగ్రహీత(లు), హామీదారు(లు) మరియు తాకట్టుదారు(లు) దృష్టిని ఆకర్షిస్తున్నాము.
తేదీ: 21-08-2026
ప్రదేశం: హైదరాబాద్
సంతకం/- , అధీకృత అధికారి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్,

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Tender Notice No.03/2026-27/CE(GVMC)/SE-GWK/E.E-GWK, Dt:24-08-2026

No. of Works	: 1 Nos
Value of Works	: Rs.854.62 Lakhs
Down Load Starting Date	: 25.08.2026 @ 02.00 P.M.,
Down Load Ending Date	: 08.09.2026 @ 03.00 P.M.,

Note: Further details @ www.ape.procurement.gov.in
O/o CE (GVMC) or EE-Gwk (Contact No.98489 33235) For Commissioner, GVMC

బహిరంగ ప్రకటన
(ఇన్సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ బోర్డు ఆఫ్ ఇండియా (లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్12 క్రింద)
స్పెండిడ్ మెటల్ ప్రాడక్ట్స్ లిమిటెడ్ యొక్క వాటాదారులకు గమనిక
(ప్రస్తుతం తలైవర్ స్టీల్స్ లిమిటెడ్‌గా పిలువబడుతుంది)

క్ర. సం.	వివరములు	వివరములు
1.	కార్పొరేట్ డెటార్ పేరు	స్ప్లెండిడ్ మెటల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (ప్రస్తుతం తలైవర్ స్టీల్స్ లిమిటెడ్‌గా పిలువబడుతుంది)
2.	కార్పొరేట్ డెటార్‌గా ఇన్‌కార్పొరేషన్ తేదీ	02.05.1988
3.	కార్పొరేట్ డెటార్ ఇన్‌కార్పొరేషన్ అయిన/ నమోదైన అథారిటీ	రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, హైదరాబాద్, తెలంగాణ (కంపెనీల చట్టం, 1956 క్రింద స్థాపించబడింది)
4.	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ గుర్తింపు నెం./కార్పొరేట్ డెటార్ యొక్క పరిమిత లయబిలిటీ గుర్తింపు నెం.	U28120TG1988PLC008610
5.	కార్పొరేట్ డెటార్ యొక్క నమోదిత కార్యాలయము మరియు ప్రధాన కార్యాలయము (ఏదైన ఉంటే) యొక్క చిరునామా	నమోదిత కార్యాలయం మరియు ప్రధాన కార్యాలయం: అడ్మిన్ బిల్డింగ్, ఈస్ట్ వింగ్, సర్వే నెం. 197, 198(పి), 207(పి) & 251(పి), శేరిపల్లి గ్రా., భూత్‌పూర్ మం., మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ - 509 382
6.	దివాల తీర్మాన ప్రక్రియ ముగింపు తేదీ	08.04.2021 (ఐఎ నెం. 981/2020లో పరిష్కార ప్రణాళికను ఆమోదిస్తూ గౌరవనీయ ఎన్‌సిఎల్‌టి, హైదరాబాద్ బెంచ్ జారీ చేసిన ఉత్తర్వు తేది)
7.	కార్పొరేట్ డెటార్ యొక్క లిక్విడేషన్ ప్రారంభ తేదీ	21.08.2026 (24.08.2026న అందిన ఉత్తర్వు కాపీ)
8.	లిక్విడేటర్‌గా వ్యవహరిస్తున్న దివాల నిపుణుని పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	సిఎస్ డా॥ అహ్లాదరావు ఉమ్మెంతల IBBI Regn. No.: IBBI/IPA-002/IP-N00074/2017-2018/10172
9.	బోర్డు వద్ద నమోదు చేయబడిన ప్రకారం లిక్విడేటర్ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. 113, బ్లాక్-బి, శ్రీ దత్త సాయి కమర్షియల్ కాంప్లెక్స్, సప్తగిరి థియేటర్ ఎదురుగా, ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్, మెట్రో పిల్లర్ నెం. 1096/1097కు ఆనుకొని, శబరియా దయాగ్నోస్టిక్ సెంటర్ ప్రక్కన, హైదరాబాద్, తెలంగాణ-500020 ఇ-మెయిల్: rp.ahaladarao@gmail.com
10.	లిక్విడేటర్‌తో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుటకు చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. 113, బ్లాక్-బి, శ్రీ దత్త సాయి కమర్షియల్ కాంప్లెక్స్, సప్తగిరి థియేటర్ ఎదురుగా, ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్, మెట్రో పిల్లర్ నెం. 1096/1097కు ఆనుకొని, శబరియా దయాగ్నోస్టిక్ సెంటర్ ప్రక్కన, హైదరాబాద్, తెలంగాణ-500020 ఇ-మెయిల్: smpl.resolution@gmail.com & rp.ahaladarao@gmail.com. 040-27623101
11	కంపెనీకి సంబంధించిన అకౌంట్ల పుస్తకాలను నిర్వహించే చిరునామా	నెం. 54/111, ఉద్యమాన్ లా హౌస్, రూము నెం. 4, మొదటి అంతస్తు, అర్మేనియన్ వీధి, చెన్నై జి.పి.ఓ., చెన్నై, తమిళనాడు, ఇండియా-600001.
12	క్లెయిమ్‌ల దాఖలు కొరకు ఆఖరి తేదీ	07.09.2026

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా గౌరవనీయులైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్-2 వారు CP (IB) No. 666/7/HDB/2018 లోని IA (IBC) (Liq.) No. 08 of 2025 పై 21.08.2026న జారీ చేసిన ఉత్తర్వు ద్వారా దాని ధృవీకరించబడిన కాపీని లిక్విడేటర్ 24.08.2026న స్వీకరించారు, ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016లోని సెక్షన్ 33 ప్రకారం M/s. స్ప్లెండిడ్ మెటల్ ప్రొడక్ట్స్ (ప్రస్తుతం తలైవర్ స్టీల్స్ లిమిటెడ్‌గా పిలువబడుతుంది) యొక్క లిక్విడేషన్ ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించింది మరియు సదరు కార్పొరేట్ డెటార్ సిఎస్ డా॥ అహ్లాదరావు ఉమ్మెంతల గారిని లిక్విడేటర్‌గా నియమించడమైనది. లిక్విడేషన్ ప్రారంభ తేదీ 21.08.2026.
M/s. స్ప్లెండిడ్ మెటల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ (ప్రస్తుతం తలైవర్ స్టీల్స్ లిమిటెడ్‌గా పిలువబడుతుంది) యొక్క వాటాదారులు, లిక్విడేషన్ ప్రారంభ తేదీ (ఆర్డర్ కాపీ అందిన తేదీ) నుండి ముప్పై రోజుల లోపల అనగా 07.09.2026 లోపు తమ క్లెయిమ్‌లను సమర్పించాలని ఇందుమూలంగా కోరడమైనది.
ఆర్థిక రుణదాతల వారి క్లెయిములు తగిన నిరూపణతో ఎలక్ట్రానిక్ విధానము ద్వారా మాత్రమే దాఖలు చేయవలెను. ఇతర రుణదాతలందరూ వారి క్లెయిములు తగిన నిరూపణతో స్వయంగా, పోస్టు ద్వారా లేదా ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా కూడా దాఖలు చేయవచ్చును.
ఒక సెక్యూర్డ్ క్రెడిటార్, తన సెక్యూరిటీ ఆసక్తిని లిక్విడేషన్ ఎస్టేట్‌కు వదులుకోవడానికి లేదా తన సెక్యూరిటీ ఆసక్తిని నగదుగా మార్చుకోవడానికి తీసుకున్న నిర్ణయాన్ని, బోర్డు నోటిఫై చేసిన ఫార్మాట్‌లో, 07.09.2026 తేదీన లేదా అంతకు ముందు లిక్విడేటర్‌కు తెలియజేయవలసి ఉంటుంది. ఒకవేళ సెక్యూర్డ్ క్రెడిటార్ పేర్కొన్న కాలపరిమితిలోగా తన నిర్ణయాన్ని తెలియజేయకపోతే, సెక్యూర్డ్ ఆసక్తి కింద ఉన్న ఆస్తులు లిక్విడేషన్ ఎస్టేట్‌కు వదులుకోబడినట్లుగా భావించబడతాయి.
క్లెయిమ్‌ల యొక్క తప్పుడు లేదా తప్పుదోవ పట్టించే రుజువుల దాఖలు చేస్తే జరిమానాలు విధించబడుతుంది.

సం/- సిఎస్ డా॥ అహ్లాదరావు ఉమ్మెంతల
లిక్విడేటర్-స్ప్లెండిడ్ మెటల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్
(ప్రస్తుతం తలైవర్ స్టీల్స్ లిమిటెడ్‌గా పిలువబడుతుంది)
IBBI Regn. No.: IBBI/IPA-002/IP-N00074/2017-2018/10172
AFA 27.11.2025 నుండి 31.12.2026 వరకు చెల్లుబాటులో ఉంటుంది
ఇ-మెయిల్: rp.ahaladarao@gmail.com, 040-27623101
తేది: 25.08.2026, ప్రదేశం: హైదరాబాద్